# Guidance for CBR/CBID Workers
## తెలుగు అనువాదము

కోవిడ్-19 మహమ్మారి సమయంలో సిబిఆర్/సిబిఐడి సిబ్బందికి మార్గదర్శకాలు (ఇందులో గౌర వ వేతనం పొందే వారు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు ఉన్నారు)

1. కోవిడ్-19 మహమ్మారిలో సమయంలో సిబిఆర్/సిబిఐడి కార్యకర్తలు చాలా ముఖ్యమైన పాత్ర పోషించ వలసిన అవసరం వుంది. వారి చర్యలు వికలాంగులను, వైకల్యాలున్న కుటుంబాలను మరియు వృద్ధులు లేదా నిరాశ్రయుల వంటి సమాజంలో నిరాదరణకు గురైన వారిని రక్షించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి సహాయపడతాయి. ఇలా చేయడం ద్వారా, వారు మొత్తం సమాజాన్ని రక్షించిన వారు అవుతారు.

2. సిబిఆర్/సిబిఐడి కార్యకర్తలు, ఆహారం, నీరు లేదా మందులను పంపిణీ చేయడం వంటి ముఖ్యమైన అవసరాల కోసం మాత్రమే సంఘాలను సందర్శించాలి. ఇలాంటి సందర్శన సమయంలో, సామాజిక దూరాన్ని తప్పక పాటించాలి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సిబిఆర్/సిబిఐడి కార్యకర్తలు, వికలాంగుల కుటుంబాలకు మరియు సామజిక సభ్యులకు, సమాచారం ఇవ్వడానికి,వారి అవసరాల గురించి సమాచారాన్ని సేకరించడానికి మరియు ఈ అవసరాలను తీర్చగల మార్గాల గురించి చర్చించడానికి ఫోన్ (టెక్స్ట లేదా వాట్స్ యాప్) ద్వారా రోజు సంప్రదించమని ప్రోత్సహించాలి.

3. సిబిఆర్/సిబిఐడి ప్రోగ్రామ్ కోసం అభివృద్ధి చేసిన మరియు ప్రచారం చేసే ముఖ్య సందేశాలు స్థానిక పరిస్థితుల మరియు నిబంధనల ఆధారంగా ఉండాలి మరియు వ్యక్తి కేంద్రీకృత అత్యవసర సన్నద్ధత సాధనం (PCEP) ఆధారంగా ఈ క్రింది సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

- కోవిడ్-19 కు సంబంధించి మీ స్థానిక అత్యవసర విపత్తు / ప్రమాద స్థితి గురించి తెలుసుకోండి.

- వికలాంగులకు మరియు ఇతర నిరుపేదలకు ఏమి చేయాలనే అంశాలపై చర్చించి ఎవరు బాధ్యత వహిస్తారు అనే దానిపై సామజిక సభ్యులతో కలిసి ఒక ప్రణాళికను రూపొందించండి.
- సమాజాన్ని సిద్ధంగా ఉండేలా ప్రేరేపించండి.
- పరిస్థితుల్లో మార్పుల గురించి తెలుసుకోండి మరియు అవసరమైతే మీ ప్రణాళికను సవరించుకోండి.
- ఒకరినొకరు గమనించుకుంటూ ఉండాలి.

సామజిక కార్యకర్తలందరూ, ఈ ఐదు అంశాల గురించి ఇప్పటికే భాద్యత వహిస్తున్న వారితో, సామజిక సభ్యులతో, ఫోన్, సమాచారము, ఇమెయిల్, ద్వారా పైన చెప్పిబడిన విషయాలను కొనసాగిస్తూ ఉండాలి.

4. **మీ స్థానిక విపత్తును / ప్రమాదాన్ని తెలుసుకోండి.**

సిబిఆర్ / సిబిఐడి కార్యకర్తలు తమ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నియమాలు మరియు అభ్యాసాల గురించి తమకు తెలుసో లేదో నిర్ధారించుకోవాలి. మరియు వైకల్యాలున్న వ్యక్తుల అవసరాలు ఎల్లప్పుడూ ప్రణాళికలో పరిగణించబడతాయని నిర్ధారించడానికి మరియు తదుపరి చర్యలు చేపట్టడానికి ప్రభుత్వంతో కలిసి ఎలా పనిచేయగలరో చూడటానికి స్థానిక అధికారులకు సహకరించాలి.

**5. సామజిక సభ్యులతో కలిసి, మనం ఏమి చేయాలి మరియు ఎవరు బాధ్యత వహించాలి అనే దానిపై ఒక ప్రణాళికను రూపొందించండి.**

సాధ్యమైన చోట టెలిఫోన్  గురించి, సామజిక సేవ గురించి, తెలిసిన కుటుంబాలు మరియు వ్యక్తులతో కలిసి ఒక ప్రణాళికను రూపొందించండి.వికలాంగుల అవసరాలను,స్థానిక వ్యూహాలను పరిగణలోకి తీసుకొని, అమలు చేసే విధంగా ప్రయత్నించండి.

ఈ వ్యూహాలు వ్యక్తిగత పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాయి, కానీ ఉదాహరణకు వీటిని కలిగి ఉండవచ్చు:

- కోవిడ్-19 బాధితులు, వారి సమాజం నుండి వివక్ష,నిందారోపణలు ఎదుర్కోకుండా చూసుకోవాలి.
- వికలాంగులు,వారి కుటుంబ సభ్యులందరూ, పునరావాస సేవలు, అవసరమైన ఆరోగ్య సేవలు పొందేలాగా వారితో కలిసి పనిచేయాలి.
- గ్రామంలో లేదా సమాజంలో వికలాంగులను మరియు నిరుపేదలను వేరు చేయడం, వారిని రక్షించడం, ఆహారాన్ని సరఫరా చేయడం లేదా వారు ఆహార సామగ్రి కొనుగోలు చేసేటట్లు చేయడంతో పాటు, వారు కోవిడ్-19 విపత్తు నుండి విముక్తి పొందేలా మార్గదర్శకాలను పాటించేలా చూడటం.
- ఇప్పటికే వైరస్ ఉన్న వ్యక్తులను వేరుచేయడం మరియు సోకిన వారి లేదా వారి కుటుంబాలను ఇతర సమాజ సభ్యుల నుండి వివక్ష లేదా నిందారోపణలు ఎదుర్కోకుండా  ఒక చోట వారిని సంరక్షించేలా చూసుకోవడం.
- క్రమం తప్పకుండా, పూర్తిగా చేతులు కడుక్కోవడానికి శుభ్రమైన నీరు మరియు సబ్బును అందుబాటులో ఉండేలా చూడటం
- అనుకూల ప్రదేశాలలో పరిశుభ్రమైన నీరు మరియు సబ్బు అందుబాటులో ఉండేలా చూడటం

- అత్యవసరమైతేనే ప్రయాణాలు చేసే విధంగా చూసుకోవడం.
- సామజిక దూరం గురించి స్పష్టమైన సందేశాలను పంపడం, (ప్రస్తుతం 2 మీటర్ల సామజిక దూరం అమలులో ఉంది) మరియు చేతులు కడుక్కొనేలా సమాచారాన్ని అందించడం.
- ఎవరైనా కోవిడ్-19 లక్షణాలను కలిగి ఉన్నప్పుడు స్థానిక నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవకులను సంప్రదించడం.

**6. సమాజాన్ని సిద్ధంగా ఉండేలా ప్రేరేపించండి.**

దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అనే విషయం పై సమాజం వారు కోరుకున్న చర్యలపై నిర్ణయం తీసుకుంటుంది. మరియు సామజిక కార్యకర్త, పాల్గొన్న వారందరినీ ప్రోత్సహించవచ్చు మరియు అందుబాటులో ఉన్న తాజా సమాచారం ఆధారంగా వాస్తవిక నిర్ణయాలు తీసుకోవడానికి సంఘానికి మార్గనిర్దేశం చేయవచ్చు.

**7. పరిస్థితిలో మార్పుల గురించి తెలుసుకోండి మరియు అవసరమైతే మీ ప్రణాళికను సర్దుబాటు చేయండి:**

సామజిక స్థాయిలో మరియు వ్యక్తులు మరియు వారి కుటుంబాల పరిస్థితి ఎలా మారుతుందో గుర్తించడం మరియు పరిణామాలపై (సోకిన వ్యక్తుల సంఖ్య లేదా కొత్త స్థానిక మార్గదర్శకాలు వంటివి) తాజా సమాచారాన్ని అంది వ్వడం ద్వారా సామజిక కార్యకర్త, సమాజంతో క్రమం తప్పకుండా సంప్రదిస్తూ ఉండాలి. స్థానిక మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని, ఈ మార్పుల వెలుగులో ప్రతిస్పందించడానికి వారితో కలిసి ఉత్తమమైన మార్గాన్ని రూపొందించాలి.

**8. ఒకరినొకరు గమనించుకుంటూ ఉండాలి.**

ఇతర సహోద్యోగులు, వైకల్యాలున్న ఇతర వ్యక్తుల కోసం, వృద్ధుల కోసం మరియు సంఘ నాయకులు . ఒకరికొకరుకలిసి పనిచేయడం మరియు సమాచారం పంచుకోవడం ద్వారా

సకాలంలో జోక్యం చేసుకొని ఈ మహమ్మారి మరియు దాని వల్ల ఏర్పడే భయాన్ని తగ్గించవచ్చు.

**9. సమాచారాన్ని పంచుకోండి.**

సామాజిక కార్యకర్తలు, తమ ప్రాంతంలోని ప్రజలు, ప్రదేశాలు, అనారోగ్యాలు, విజయాలు మరియు సవాళ్ళ గురించి మంచి నివేదికను స్థానికంగా అనుకూలంగా ఉండే ఫార్మాట్లో ఉంచడం చాలా ముఖ్యం, తద్వారా ఈసమాచారాన్ని సిబిఆర్ నిర్వాహకులు,సమన్వయకర్తలు మరియు ప్రభుత్వ అధికారులకు త్వరగా కచ్చితంగా నివేదించవచ్చు.

వీటిని, ప్రొఫెసర్ సాలీ హార్ట్లీ (యుకె) మరియు బాలకృష్ణ వెంకటేష్ (ఇండియా) రచనలతో, క్రిస్టీన్ కార్నిక్, అలిక్ సైరెండా మరియు జాంబియన్ సిబిఆర్/సిబిఐడి బృందం నుండి, అబ్దుల్ బుసు ల్వా CAN (ఉగాండా) ప్రొఫెసర్ గ్వినెత్ లెవెల్లిన్ (ఆస్ట్రేలియా) ఎలాని మార్క్స్ (జెనీవా, డబ్ల్యూహెచ్ఓ). వారి భాగస్వామ్యంతో రూపొందించారు.

మరిన్ని వివరాలను కోసం ఈ వెబ్ సైట్ ను సందర్శించవచ్చు:https://www.who.int/publications-detail/disability-considerations-during-the-covid-19-outbreak

**సెక్రెడ్ సి.బి.ఆర్**
**తెలుగు అనువాదము**